# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ మంగళవారం, 14 - అక్టోబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 75 పేజీలు 08 వెల : 6/-


## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు తొలిరోజు 10 నామినేషన్లు




### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు తొలిరోజు 10 నామినేషన్లు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నామినేషన్ల పర్వం మొదలైంది. సోమవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో మొదటిరోజు 10 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ క్రమంలో నిరుద్యోగుల నుంచి పెద్దమొత్తంలో నామినేషన్లు దాఖలు చేస్తామని రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ కందరపల్లి కాశీనాథ్ ప్రకటించారు. మరోవైపు ఉద్యమకారులను విస్మరించిన పార్టీలకు ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతామంటూ టీయూ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు హెచ్చరించారు. ఉద్యోగ నియామకాల్లో ఎస్సీల్లోని 58 కులాలకు తీరని అన్యాయం జరిగిందని, అందుకే జిల్లాల వారీగా 200 మంది మాలలు నామినేషన్లు వేస్తారని ఆ సంఘానికి చెందిన నేతలు తెలిపారు. ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 03.00 గంటల వరకు పలువురు నామినేషన్లను దాఖలు చేయగా రిటర్నింగ్ అధికారి పి.సాయిరాం స్వీకరించారు. అందులో రెండు రిజిస్టర్డ్ పార్టీల అభ్యర్థులు కాగా, 8 స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణా పునర్ నిర్మాణ సమితి తరుపున పూస శ్రీనివాస్, నవతరం పార్టీ నుంచి అర్వపల్లి శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్‌రెడ్డి, చలిక చంద్రశేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్‌రెడ్డి, ఇబ్రహీం ఖాన్, సయ్యద్ ముస్తఫా హుస్సేన్, సల్మాన్ ఖాన్ నామినేషన్‌లు దాఖలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావడంతో షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి.కర్ణన్ సందర్శించారు.



## రిజర్వేషన్లపై సుప్రీం కోర్టుకు వెళ్తాం

### కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రిజరేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తుందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సోమవారం ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో మహేష్ కుమార్ గౌడ్ సమావేశమై మంతనాలు జరిపారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇటీవల ఖర్గే బెంగళూరులో అనారోగ్యానికి గురైనందున పరామర్శించేందుకు ఢిల్లీకి వచ్చానని చెప్పారు. ఖర్గే పూర్తిగా కోలుకున్నారని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని ఆయన తెలిపారు. బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి తాము చేస్తున్న ప్రయత్నాలను, న్యాయ పోరాటాల గురించి ఖర్గేకు వివరించానని చెప్పారు. ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ ఆశయాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఖర్గే అభినందించారని ఆయన తెలిపారు. రిజర్వేషన్లపై, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు జారీ చేసిన జివోపై రాష్ట్ర హైకోర్టు 'స్టే' విధించినందున దీనిపై సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనున్నట్లు చెప్పారు. 'స్టే'ను తొలగించాల్సిందిగా సుప్రీంను కోరుతూ సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేయనున్నట్లు ఆయన వివరించారు. హైకోర్టులో జరిగిన విషయాలు, సుప్రీంలో దాఖలు చేయనున్న పిటిషన్ గురించి ఖర్గేకు వివరించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసే పిటిషన్‌లో తమ పార్టీలోని పలువురు ముఖ్య నాయకులు కూడా ఇంప్లీడ్ కానున్నారని ఆయన చెప్పారు.

## మహాజాతరకు శాశ్వత సదుపాయాలు

### రూ.251 కోట్లతో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి

### శాశ్వత అభివృద్ధి పనులతో భక్తుల సంఖ్య మరింత పెరుగుతుందని మంత్రి పొంగులేటి

**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు జిల్లా ప్రతినిధి**

మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.251 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మేడారాన్ని సోమవారం హెలికాప్టర్‌లో చేరిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్, ఎస్పీ శబరిష్, ఐటిడీఏ పీ.ఓ చిత్ర మిశ్రా తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. తదుపరి మంత్రి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం అమ్మవార్ల దర్శనం చేసి ప్రత్యేక పూజలు చేశారు. మేడారం గద్దెల పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు 90 రోజుల్లో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. 24 గంటలు మూడు షిఫ్టుల్లో పని చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. "ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా ఆలయాభివృద్ధి జరగాలి, పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా ప్రతి పనిని నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మేడారం అభివృద్ధి పర్యవేక్షణ బాధ్యతలను ఇన్‌చార్జ్ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి అప్పగించారని తెలిపారు. "భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

మేడారం జాతర ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి" అని అన్నారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ గతంలో జంపన్న వాగుపై వంతెనను కేవలం 45 రోజుల్లో పూర్తి చేసినట్లు గుర్తు చేశారు. "అదే వేగం, అదే నాణ్యతతో ప్రస్తుత అభివృద్ధి పనులు జరగాలి. మంత్రులు నిరంతరం పర్యవేక్షించడం ఆనందకరం" అని తెలిపారు. తదుపరి విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ "2026 జనవరిలో



జరగబోయే మేడారం మహాజాతరను ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. జాతర సమయానికే కాకుండా, ప్రతి రోజూ అమ్మవార్లను దర్శించుకునే భక్తుల కోసం శాశ్వత సౌకర్యాలను కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అన్నారు. ఇప్పటికే రూ.101 కోట్ల నిధులతో గద్దెల ప్రాంగణ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని, ఇంకా రూ.71 కోట్ల పనులకు టెండర్లు పిలిచామనిలిలి, మిగతా నిధులను మౌలిక సదుపాయాల మెరుగుదల, రోడ్లు, నీరు, విద్యుత్, గద్దెల విస్తరణకు వినియోగిస్తామని తెలిపారు. "భక్తుల అవసరాలను దృష్టిలో ఉ ంచుకుని శాశ్వత అభివృద్ధి మాస్టర్‌ప్లాన్‌ను సిద్ధం చేశాం. 2026 మహాజాతరలో భక్తుల సంఖ్య గత జాతర కంటే మరింత పెరిగే అవకాశం ఉంది" అని మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్., ఎస్‌పీ శబరిష్, ఐటిడీఏ పీ.ఓ చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ సంపత్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్కిటెక్చర్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గంలో ఐకెపి కేంద్రాలు ప్రారంభం



2లో..

## సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి



### వసతి గృహాల నిర్వహణకు రూ.60 కోట్లు

### ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం రేవంత్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

సంక్షేమ శాఖల వసతి గృహాల్లో అత్యవసర పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.60 కోట్లు కేటాయించింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వసతి గృహాల్లో డైట్ చార్జీలు, తాత్కాలిక సిబ్బంది జీతాల విడుదల, మోటార్ల మరమ్మతులు, ఇతర అత్యవసర పనులకు వినియోగించుకునేందుకు గాను ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి ఈ నిధులు సమకూర్చింది. హాస్టళ్లకు కేటాయించిన ఈ నిధులకు సంబంధించిన చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఆయా శాఖల సీనియర్ అధికారులకు అందజేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, విద్యా సంస్థలపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ముఖ గుర్తింపున (ఫేషియల్ రికగ్నిషన్)కు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పూర్తి స్థాయి సమాచారంతోపాటు జవాబుదారీతనం ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను తెలుసుకునేందుకు యాప్‌ను ఉపయోగించాలని సూచించారు. సరైన పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కాంగ్రెస్ ఓటు చోరీ డ్రామా

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్ల నమోదు, అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. సోమవారం ఆయన పార్టీ సీనియర్ నేతలతో కలిసి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు. మీడియాతో మాట్లాడిన కేటీఆర్ మాట్లాడుతూ 'జాతీయస్థాయిలో రాహుల్ గాంధీ ఓటు చోరీ వ్యతిరేక ఉద్యమం చేస్తున్న సమయంలో, తెలంగాణలో ఆయన పార్టీ ఓటు చోరీ చేసి గెలవడానికి ప్రయత్నిస్తోంది" అని వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాల్లో ఒకే ఇంటికి 50 దొంగ ఓట్లు నమోదైనట్లు తాము ఆధారాలతో ఎన్నికల సంఘానికి సమర్పించామని తెలిపారు. మొత్తం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ 20వేలకు పైగా నకిలీ ఓట్లను నమోదు చేయించిందని కేటీఆర్ ఆరోపించారు. ఒక వ్యక్తికి మూడు ఎన్నికల గుర్తింపు కార్డులు ఎలా వచ్చాయో ఎన్నికల సంఘం సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల డబ్బుతో తాయిలాలు ఇచ్చి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని, రాష్ట్ర మంత్రులు జూబ్లీహిల్స్‌లో శిబిరం వేసి ప్రజలను ప్రలోభపెడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. అదనంగా ఆయన మాట్లాడుతూ, 'కాంగ్రెస్ ప్రభుత్వము నిధులను ఇష్టారాజ్యంగా వాడుతూ, ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తోంది. ఎన్నికల సంఘం తక్షణం చర్యలు తీసుకోవాలి" అని కోరారు.



TIMES OF VARTHA (14-10-2025)_times of varha main (13-2).qxd 10/14/2025 6:44 AM Page 2



## ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరణ

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**



టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి.

మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నేరుగా స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీ గారికి తెలియజేశారు. మొత్తం 11 ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. కొన్నింటిపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలి. చట్టబద్ధ మార్గంలోనే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. ప్రజల భద్రత, శాంతి కాపాడటం మరియు వారితో మరింత దగ్గరగా ఉండటం ప్రధాన లక్ష్యం అని అన్నారు. అలాగే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వేగవంతంగా పరిష్కరిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

# సమాచారా హక్కుచట్టాన్ని పరిరక్షించుకుందాం

**డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు**

**దుబాసి సంజీవ్ పిలుపు.**




టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిది.


సమాచార హక్కు చట్టం, 2005 (ఆర్ టి ఐ) అనేది ప్రభుత్వ రంగ సంస్థల నుండి సమాచారం పొందడానికి పౌరులకు అధికారాన్నిచ్చే ఒక చట్టం ఈ చట్టం వచ్చి 20 సంవత్సరాలు పూర్తవుతున్న ఈ నెల 5 నుండి జరుగుతున్న వారోత్సవాలలో బాగంగా డిబిఎఫ్ ఆధ్వర్యంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్ సోమవారం నాడు నిజాంపేట మండల కేంద్రం లో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రచార యాత్రను ప్రారంభించరన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత, జవాబు దారీతనాన్ని ప్రోత్సహిస్తూ అవినీతిని అరికట్టడానికి సహాయ పడుతుందన్నారు. ఈ చట్టం ప్రకారం, భారతీయ పౌరులు ప్రభుత్వ సంస్థల వద్ద ఉన్న సమాచారాన్ని, రికార్డులను కోరవచ్చు. ఈ చట్టం వినియోగదారులకు సాధికారతను కల్పించి, ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేస్తుందన్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ) ప్రకారం, ప్రతి భారత పౌరుడు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పొందే హక్కును కలిగి ఉంటాడన్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వాల పనితీరులో బహిరంగత, జవాబుదారీతనం పెరు గుతూ సమాచారం సులభంగా అందుబాటులో ఉండటం వల్ల అవినీతిని అరికట్టడానికి ఈ చట్టం ఒక ముఖ్య సాధనమన్నారు. పౌరులు లిఖితపూర్వకంగా సమాచారాన్ని కోరుతూ అభ్యర్థన చేయాలన్నారు. సాధారణంగా సమాచారాన్ని 30 రోజులలోపు అందించాలి, కొన్ని అత్యవసర సందర్భాలలో 48 గంట లలోపు అందించాలన్నారు. కేంద్రంలో సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (సిఐసి), రాష్ట్రాలలో రాష్ట్ర సమాచార కమిషన్లు ఈ చట్టాన్ని అమలు చేస్తాయన్నారు. సమాచార హక్కు చట్టాన్ని నిరుగార్చటానికి మరొక చట్టాన్ని తిసుకొచ్చి ప్రజల దగ్గర కు వస్తున్న సమాచారాన్ని దూరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతుందన్నారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా పౌర సమాజం స్పందించి తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజు రెడ్డి, ఏపీవో శ్రీనివాస్ , తోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# "ధాన్యం సేకరణలో అక్రమాలకు తావిస్తే క్రిమినల్ కేసులు"

**రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా కొనుగోళ్ళు**

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



ప్రస్తుత వానాకాలం సీజన్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే విషయంలో అక్రమాలకు తావిస్తే క్రిమినల్ కేసులు పెడతామని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. వానాకాలం పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసిల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..., పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. అధికారులు, సిబ్బంది తప్పిదాల వల్ల ఎక్కడైనా రైతులు ఆందోళనలకు దిగితే, సంబంధిత అధికారులనే బాధ్యులుగా పరిగణిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో తహసిల్దార్లు క్రియాశీలక పాత్ర పోషిస్తూ, బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. అన్ని శాఖలతో పరస్పర సమన్వయం పెంపొందించుకుని వరి ధాన్యం కొనుగోళ్ళు సజావుగా జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి తప్పనిసరిగా అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేస్తూ ఆ కేంద్రంలోనే ధాన్యం కోనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కేంద్రంలోనూ తాగునీరు, తగిన నీడ వంటి కనీస వసతులు అందుబాటులో ఉండాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పచ్చి ధాన్యం కోయకుండా రైతులను, హార్వేస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటదివెంట జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. తూకం యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్, తేమ కొలిచే యంత్రాలు వంటివి సరిపడా అందుబాటులో ఉండాలన్నారు. క్రాప్ బుకింగ్, ధాన్యం సేకరణ వివరాలను వెంటదివెంట నమోదు చేస్తూ, రిజిస్టర్లను జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు తరలించాలనేది జిల్లా యంత్రాంగం నిర్ణయిస్తుందని, ట్రక్ షీట్లలో అవకతవకలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తున్నామని, అయితే గన్నీ బస్తాల పంపిణీ ఇష్టారీతిన కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి ధాన్యం తరలించిన రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఆర్డీఓ సాయగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్ రావు, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగవ్వ, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి.

ప్రజల అర్జీలు, వినతులు, సమస్యలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కల్పించే కార్యక్రమమే" ప్రజావాణి "అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ రోజు 58 ప్రజావాణిలో వినతులు స్వీకరించారు. భూ సమస్యల కోసం 24, పెన్షన్ కోసం 10, ఇందిరమ్మ ఇండ్లు కోసం 6, ఇతర 18 మొత్తం 58 వచ్చాయన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యా లయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ అర్జీలు సమర్పించరూ. ప్రజా సమస్యలకు తక్షణ స్పందన, వేగవంతమైన పరిష్కారం అందించడం ఈ వేదిక యొక్క ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ అన్నారు. అధికారులు ప్రజావాణి ద్వారా అందిన ప్రతి అర్జీపై సమగ్ర పరిశీలన చేసి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించరూ. ప్రజల అభ్యర్థనలను గౌరవిస్తూ, పారదర్శకతతో, సమయపాలనతో సేవలందించాలని తెలిపారు. ప్రజావాణి వేదిక ద్వారా ఇప్పటివరకు చాలా సమస్యలు పరిష్కారమయ్యాయనీ ,ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సమన్వయాన్ని బలపరచడంలో ఈ కార్యక్రమం ముఖ్యపాత్ర పోషిస్తోందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ట్రైనీ ఆర్ డి ఓ. మెహమ్మద్. అహ్మద్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతను పరామర్శ

**మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి.**

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి



జూబ్లీహిల్స్ రహమత్ నగర్ లో భారత రాష్ట్ర సమితి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు లు హాజరై జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కార్యకర్తల కు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత మాట్లాడుతూ భర్త గోపీనాథ్‌ను తలుచుకొని కంటతడి పెట్టారు, భావోద్వేగానికి గురుయ్యారు. ఈ సమావేశానికి హాజరైన పద్మ దేవేందర్ రెడ్డి మాగంటి. సునీతను ఓదార్చి ధైర్యాన్ని చెప్పారు. గోపీనాథ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని మాగంటి సునీతకు సూచించారు.

## ఐకెపి కేంద్రాలు ప్రారంభం

**పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సామెల్....**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతురాజు వెంకన్న)

తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని మోత్కూర్ మండల మున్సిపాలిటీ కేంద్రంలో పిఎసిఎస్ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మోత్కూరు మండల పరిధిలోని పాటిమట్ల గ్రామంలో ఐకెపి వారి ఆధ్వర్యంలో జరిగే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. తదుపరి అడ్డగూడూరుడు మండల కేంద్రంలోని ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించి ఆ తదుపరి తుంగతుర్తి మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మద్దిరాల మండల కేంద్రంలో ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించారు. మధ్యాహ్నం 12:30 తర్వాత నూతనకల్ మండల కేంద్రంలో ఐకెపి కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తదుపరి మధ్యాహ్నం ఒంటిగంటకు జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులతో నిర్మించి నూతన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మధ్యాహ్నం రెండు గంటలకు తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో హెచ్ ఎస్ సి హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పలు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు

## మహిళా హత్య సంఘటన స్థలాన్ని స్వయంగా పరిశీలించిన ఎస్పీ



టైమ్స్ అఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి.

కూల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడుపాయల వద్ద మొదటి వంతెన సమీపంలోని వెంచర్‌లో జరిగిన మహిళా హత్య సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, స్వయంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ ఈ ఘటనపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, హత్య చేసిన నిందితులను గుర్తించి పట్టుకునేందుకు వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
ఈ సందర్భంలో మెదక్ డియస్పి . ప్రసన్న కుమార్ గారు మరియు సీసీస్ ఇన్స్పెక్టర్ శ్రీ. కృష్ణ మూర్తి మరియు కూల్చారం ఎసై శ్రీ మోహినొద్దీన్ సిబ్బంది ఉన్నారు.

## వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగూడ వార్డ్ ఆఫీస్ వద్ద రూ. 32 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న వరదనీటి కాలువ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలోంచడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వరదనీటి కాలువ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి తెలియచేసారు. అలాగే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను పక్కప్రణాళికతో పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో అనిల్ రెడ్డి, లింగం, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు..

## ప్రజావాణికి 88 ఫిర్యాదులు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 88 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ తో పాటు డీఆర్డీఓ సాయాగౌడ్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ రూరల్

నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల అశోక టౌన్ షిప్ లోని ఎమ్మెల్యే నివాసంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యుడు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం పరామర్శించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ ఇటీవల మరణించిన సందర్భంగా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి భూపతి రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు ఉన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
14-10-2025


# బిఆర్ఎస్, కాంగ్రెస్ నుండి పలువురు ప్రజా పోరాటాల సారధి సిపిఎంలో చేరిక

## స్వంతగూటికి చేరిన కమ్యూనిస్ట్ లు..

## ఆనంద సాగరంలో సిపిఎం శ్రేణులు..

యాచారం అక్టోబర్ 13 టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి



రంగారెడ్డి జిల్లా యాచారం మండలం ధర్మన్న గూడా గ్రామంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు తిరిగి మాతృ సంస్థ ఐన సిపిఎం పార్టీలో చేరిక ఈరోజు ఇబ్రహిం పట్నం పాషా నరహరి స్మారక కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలం పల్లి నర్సింహా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య సమక్షంలో బిఆర్ఎస్ మండల నాయకులు జె ఆనంద్ గ్రామ నాయకులు ఎం మధు,ఎం నర్సింహా అర్గే నర్సింహా, ఎం యాదయ్య నీళ్ల నర్సింహా జండాలు కప్పి సిపిఎం పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాద య్య మాట్లాడుతూ , నిరంతరం ప్రజా సమస్యలే ఎజండగా పని చేస్తూ ప్రజా పోరాటాల సారధి సిపిఎం పార్టీ లోకి రావడం చాలా సంతోషం గతంలో సిపిఎం పార్టీలో వున్న కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ సిపిఎం పార్టీని దెబ్బ తీయడం కోసం అనేక ఆశలు చూపి పార్టీలో చేర్చుకున్నారు. వాళ్ళ తప్పు దిద్దుకొని ఎన్నటికైనా సిపిఎం పార్టీ ప్రజల పక్షణ ఉండి పోరాడుతుంది. కష్ట జీవులకు కార్మికుల కు రైతులకు సమస్త సమస్యల పరిస్కారం కోసం ఎర్ర జండా అండగా ఉండి పోరాటం చేస్తుంది.సిపిఎం పార్టీనీ బలోపేతం చెయడం కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు నివ్వడం జరిగింది.మండల కార్యదర్శి వర్గ సభ్యులు జంగయ్య,చందు మండల నాయకులు బాల్ రాజ్ మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ ఎం శ్రీమన్నారాయణ, తావు నాయక్ జంగయ్య శాఖ కార్యదర్శి పి రమేష్ ,రాములు, గోపాలకృష్ణ శ్రీశైలం, కోటయ్య, హన్మంతు నందిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా స్థాయి ఎంపికలు

## క్రీడాకారులు ఉత్తములుగా ఎదగాలి

## మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి

ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13, టైమ్స్ ఆఫ్ ఇండియా



క్రీడాకారులు ఉత్తములుగా ఎదగాలని, ములుగు జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ములుగు మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి అన్నారు. ములుగు మండలంలోని జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన 69వ జిల్లా ఎస్జీఎఫ్ఐ పోటీ లలో క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ క్రమశిక్షణ శారీరక దారుఢ్యాన్ని కలిగి ఉండడానికి క్రీడలు తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ ఐ కార్యదర్శి బలుగూరి వేణు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు గుండెబోయిన మల్లయ్య, స్పోర్ట్స్ ఆఫీసర్ ఆదినారాయణ, కరాటే జిల్లా అధ్యక్షులు జగదీష్, నాగేందర్, లవనిక, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# "బిసి బందుకు సహకరించాలి"



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఈనెల 18 తలపెట్టిన బీసీ బందుకు సహకరించాలని కోరుతూ నిజామాబాద్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి మాస్టర్ శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ఇవ్వదల్చిన 42 శాతం రిజర్వేషన్లను కొందరు అగ్రవర్ణాల వారు కోర్టులో కేసు వేసి నిలిపివేయడంతో ఈనెల రాష్ట్ర బంద్ కు పిలుపును ఇచ్చిన బీసీ రాష్ట్ర జేఏసీ నాయకులు ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ బందుకు సహకరించమని నిజామాబాదులోని పలు సంస్థలను కలుసి వారి సహకారం కోరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి మాస్టర్ శ్రీనివాస్ ను కలిసి వారి సహకారం కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, పోల్కం గంగ కిషన్, కరిపె రవీందర్, దర్శనం దేవేందర్, శంకర్, బాలన్న, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర అభివృద్ధి పేరుతో దోపిడీ..

- మంత్రుల కాంట్రాక్టుల రగడను తీవ్రంగా ఖండిస్తున్నాం!
- ఆదివాసీ అస్తిత్వంపై పెత్తందారుల దాడిని ఆపాలి!
- టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి

ములుగు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనుల్లో చోటుచేసుకుంటున్న అవకతవకలు, కాంట్రాక్టర్ల కమిషన్లు, మరియు మంత్రుల మధ్య బహిరంగ టెండర్ల రగడపై బడే నాగజ్యోతీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మేడారం జాతర ఖ్యాతిని మంటగలుపుతున్న పాలకులు కేవలం కమిషన్లు, కాంట్రాక్టుల కోసమే పాలకులు, మంత్రులు హడావిడి చేస్తున్నట్లు కనిపిస్తోంది. రూ. 71 కోట్ల విలువైన టెండర్ల విషయంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల మధ్య విభేదాలు, ఫిర్యాదులు బహిరంగంగా బయటపడటం ఈ దోపిడీకి నిదర్శనం అని బడే నాగజ్యోతీ విమర్శించారు.సంస్కృతి పట్ల నిర్లక్ష్యం మేడారం జాతర అనేది యావత్ దేశ ప్రజల విశ్వాసం మరియు ఆదివాసీ అస్తిత్వానికి, సంస్కృతికి ప్రతీక. కానీ, పనుల కేటాయింపులో పెత్తందారుల, పెట్టుబడిదారుల జోక్యం పెరిగి, సమ్మక్క-సారలమ్మ పౌరుషాన్ని, కొమురం భీం వారసత్వాన్ని ప్రశ్నించే విధంగా ఈ జాతరను కేవలం 'లాభార్జన జాతర'గా మార్చే ప్రక్రియ నడుస్తోంది ఆందోళన వ్యక్తం చేశారు.ఆదివాసీల ఆచారాలను,ఆదివాసీ సంప్రదాయాలు, పూజారుల సలహాలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో టెండర్లు, పనుల కేటాయింపులో ఆదివాసీ సంఘాలకు, పూజారులకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకపోవడం శోచనీయం అని అన్నారు.సాంస్కృతిక అస్తిత్వం ప్రశ్నార్థకంగా మారిందని ఆదివాసీ తల్లుల పైన జరుగుతున్న ఈ దోపిడీని ఆదివాసీ సంఘాలు, పూజారులు, మేధావులు మరియు యువత ప్రశ్నించకపోతే, రాబోయే తరాలకు మేడారం జాతర యొక్క ఉత్తమ అస్తిత్వం, పవిత్రత ప్రశ్నార్థకంగా మిగులుతుంది దాని బడే నాగజ్యోతీ అన్నారు పుటికైనా టెండర్ల పారదర్శకతపై విచారణఇచ్చి మేడారం అభివృద్ధి పనుల టెండర్ల కేటాయింపులో జరిగిన రగడ, ఆరోపణలపై తక్షణమే పారదర్శకమైన, ఉన్నత స్థాయి విచారణ జరపాలి అని డిమాండ్ చేశారు.మంత్రుల జోక్యాన్ని నియంత్రించి జాతర పనుల్లో కాంట్రాక్టర్ల జోక్యం, అనవసర రాజకీయ పెత్తనాన్ని ముఖ్య మంత్రి నియంత్రించి, పనులు సకాలంలో, నాణ్య తతో జరిగేలా చూడాలనీ డిమాండ్ చేశారు. ఆదివాసీల భాగ స్వామ్యం గల మాస్టర్ ప్లాన్ అమలు, పనుల పర్యవేక్షణలో ఆదివాసీ పూజారులు మరియు విశ్వసనీయ ఆదివాసీ సంఘాల ప్రతినిధులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.సంస్కృతికి భంగం వాటిల్లకుండా చర్యలు పనులన్నీ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు అను గుణంగా,గిరిజన శిల్పకళ, నిర్మాణ శైలిని ప్రతిబింబించేలా ఉండేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. మేడారం జాతరకు 150 కోట్లు నిధులు తెచ్చామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప, అభివృద్ధి మాత్రం ఎక్కడ కనబడడం లేదని ఆమె ప్రభుత్వంపై మండిపడ్డారు. మేడారం జాతర సమీపిస్తున్న కొద్ది జాతరలో ఇంతవరకు పనులు ప్రారంభం కాకపోవడం, 90 రోజుల్లో పనులు సాధ్యమయ్యేనా అనే అనుమానాలు ఆదివాసి బిడ్డలు వ్యక్తం చేస్తున్నట్లు ఆమె తెలిపారు.మేడారం జాతరను కాంట్రాక్టర్ల కబంధ హస్తాల నుండి, స్వార్థపరులైన రాజకీయ నాయకుల నుండి కాపాడాల్సిన చారిత్రక బాధ్యత ప్రభుత్వం పై ఉందని స్పష్టం చేశారు.

# మీసేవ కేంద్రం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

## ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గల మీ సేవ కేంద్రం నిర్వాహకులు ప్రజలను ఇబ్బందుల గురిచేస్తున్నారని వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష పార్టీ నాయకులు, యువ నాయకులు, సోషల్ మీడియా వారియర్లు కోరారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ, పట్టణ ప్రాంత ప్రజలకు పౌర సౌకర్యాల సేవలు నిమిత్తం మీసేవ కేంద్రానికి వస్తున్న విద్యార్థులను, యువకులను, వృద్ధులను అవహేళన చేస్తూ, ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తూ, ప్రజలకు తెలియని విషయాల గురించి సలహాలు సూచనలు ఇవ్వక పోగా,వారిని బెదిరిస్తూ, సమయపాలన పాటించకుండా మీసేవ కేంద్రం మేనేజర్ ఉపేందర్, ఇంచార్జ్ జనార్ధన్ లు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సానుకూలంగా స్పందించి, తగు విచారణ నిర్వహించి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అఖిల పక్ష పార్టీల నాయకులు, యువ నాయకులు ఆకారం రమేష్, బండి శంకర్, సతీష్, కత్తి రమేష్, సోత్కు ఉదయ్,సీపెల్లి సాగర్,రాయబారపు కిరణ్, చిప్పకుర్తి శశిధర్, మహేష్ లు పాల్గొన్నారు.

# అంతర్ పాఠశాలల జోనల్ క్రీడలు ప్రారంభించిన డిఈఓ అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్



69వ నిజామాబాద్ జిల్లా స్థాయి ఇంటర్ జోనల్ అండర్ 14 ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ కబడ్డీ అండర్ 17 ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ వాలీబాల్ క్రీడా పోటీలు జిల్లా క్రీడా మైదానంలో నిర్వహించారు. ఈనెల 13న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ క్రీడా మైదానంలో జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ నిజామాబాద్ జిల్లా స్థాయి ఇంటర్ జోనల్ కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలను జిల్లా విద్యాధికారి పి.అశోక్,స్కూల్ గేమ్స్ సెక్రటరీ నాగమణి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి, ఎస్జీఎఫ్ సభ్యులు గోపిరెడ్డి, రాజరాజేశ్వర్,జోనల్ వ్యాయామ ఉపాధ్యాయులు అమర్ వీర్ రెడ్డి, మోహన్, రాజేందర్, రాజేష్, శ్యామ్, మధు సురేష్, భూపతి, యాదగిరి, నరేందర్, సురేందర్, గంగాధర్,ప్రేమ్ కుమార్ నాగేష్, శ్రీనివాస్, చిన్నయ్య, శ్రీను, హరీష్, కాశిరెడ్డి సునీత,కవిత,అలివేణి మంగ, అనురాధ, సాయి రాధా, మాధురి, శోభ, సుజాత, నికిత, సాయి, సుమన్ తదితర వ్యామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ పోటీలకు నిజామాబాద్ జిల్లాలోని 16 జోన్ల క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడా కారులను ఎంపిక చేసి త్వరలో సంగారెడ్డిలో జరిగే 69 రాష్ట్రస్థాయి అండర్ - 17వాలీబాల్ బాలుర,మహబూబ్నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి బాలికల వాలీబాల్ క్రీడా పోటీలకు పంపనున్నారు.

# పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా..

# విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు.

## జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి



ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకునే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా, దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ (ఎస్సై రైటింగ్ కాంపిటీషన్) నిర్వహించబడుతున్నట్లు జిల్లా పోలీస్ అధికారి డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ నిర్వహించబడతాయి.6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్, 31వ తేదీ లోగా సమర్పించాలి.జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది. అంతేకాకుండా జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో బహుమతులు ప్రతి భాషలో ముగ్గురు విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయని చెప్పారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించాలని ఎస్పీ సూచించారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు సోమవారం సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్, పట్టణ యువజన అధ్యక్షుడు ముదారపు శేఖర్ ల ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలోని కోల్ బెల్ట్ రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్, శేఖర్ లు మాట్లాడుతూ, ఉత్పత్తి, ఉత్పాదక కులాలుగా ఉన్న బీసీ లను ఎన్నో ఏళ్లుగా అణిచి వేస్తూ, బీసీల హక్కులను కాలరాస్తున్న అగ్రవర్ణాల కుట్రలు ఇకనైన మానుకొని, బీసీల హక్కుల కోసం పోరాడుతున్న వారికి మద్దతు ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య, ఉద్యోగ, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని సూచించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ హక్కుల కోసం ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. బీసీ హక్కుల కోసం అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తడిగొప్పుల రవిరాజా, మడ్డి వేణుగోపాల్ గౌడ్, మహారాజుల సంపత్, ఎండి కలీం, ఎం శంకర్, జమల్పూరి సత్యనారాయణ, యోగానంద రావు, యువజన నాయకులు అరకటి రవీందర్, ముష్కె అఖిల్, శ్రావణ్ కుమార్, చీర్ల రాజు, ఎండి వసీం, పున్నం రాజు, ఓమేశ్వర్, కళ్యాణ్, నవీన్, నెల్లి వీరయ్య, బల్ల శంకర్, రమేష్, దయ్యాల సదయ్య, జక్కుల రాజం, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా

# ఆన్ లైన్ వ్యాసరచన పోటీలు

## రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీస్ సిబ్బందిని స్మరించుకుంటూ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 లోగా సమర్పించాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయి కి ఎంపిక చేయడం జరుగుతుందని, రామగుండం పోలీస్ కమీషనరేట్ స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా,రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి, బహుమతులు పొందాలని సూచించారు. డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు అను అంశం పై వ్యాస రచన పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు https://forms.gle/jaWLdt2yhNrMpe3eA లింక్ ను ఓపెన్ చేసి, పేరు, విద్యార్హత ఇతర వివరాలు నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా వ్యాసాన్ని పేపర్‌పై రాసి, దానిని చిత్రం (ఫోటో) లేదా పిడిఎఫ్ ఫార్మాట్‌లో (500 పదాలు మించకూడ) అప్‌లోడ్ చేసి, సబ్మిట్ చేయాలని తెలిపారు.

TIMES OF VARTHA (14-10-2025)_times of varha main (13-2).qxd 10/14/2025 6:44 AM Page 4



# సీజే గవాయిపై దాడి.. రాజ్యాంగ స్ఫూర్తిపై దాడే!



### నిందితుడు అడ్వకేట్ రాకేష్ కిషోర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్

### రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట దళితుల ఆత్మగౌరవ నిరసన మహాధర్నా

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 13 (టైమ్స్ ఆఫ్ వార్త):** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయిపై అడ్వకేట్ రాకేష్ కిషోర్ చేసిన దాడిని ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించి, నిందితుడిపై లిలిక్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్, విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్యలు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో లిలినల్ల జండాలతో దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ర్యాలీలిలి నిర్వహించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్, విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడిన ఉపేందర్ మాట్లాడుతూ 'సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి దళితుడు కాబట్టే కొంతమంది ఓర్చుకోలేక ఈ దాడికి దిగారు. ఇది కేవలం వ్యక్తిపై దాడి కాదు, రాజ్యాంగ స్ఫూర్తిపై, న్యాయ వ్యవస్థపై దాడి" అని అన్నారు. దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి లోతైన విచారణ జరిపి కఠిన శిక్షలు విధించాలి అని డిమాండ్ చేశారు. విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ఈ దేశంలో దళితులు గౌరవం పొందారు. అదే రాజ్యాంగం గవాయి గారిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కూర్చోబెట్టింది. ఆ విషయాన్ని జీర్ణించుకోలేని ఆధిపత్య శక్తులే ఈ దాడికి కారణం" అని విమర్శించారు. నిందితుడు బూటు విసరడం చిన్న విషయం కాదని, చేతిలో మరేదైనా ఆయుధం ఉంటే పరిణామాలు ఎంత ఘోరంగా మారేవో ఆలోచించాలన్నారు. న్యాయస్థానాలు, పోలీసు శాఖ ఈ దాడిని సుమోటోగా తీసుకొని, నిందితుడిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నేతలు మాట్లాడుతూ 'ఈ ఘటనను తేలికగా తీసుకోము. 17న దేశవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో కార్యాలయాలను ముట్టడిస్తాము. 22న ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించి భారీ నిరసన ర్యాలీ చేస్తాము. తదుపరి దశలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, చత్తీస్గడ్, పాండిచ్చేరి, ఢిల్లీ రాష్ట్రాల్లో ఆందోళనను విస్తరించనున్నాము" అన్నారు. న్యాయవ్యవస్థ, రాజ్యాంగం రక్షణ కోసం పోరాటం ఆగదని ప్రకటించారు. ధర్నా అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. పాల్గొన్న నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు, రాష్ట్ర సీనియర్ నాయకులు బత్తిన సుధాకర్, జిల్లా ప్రతినిధి పోతుగంటి కృష్ణ, జిల్లా నాయకులు బక్కని రవి, బొర్ర రవి, విహెచ్పిఎస్ శ్రీనివాస చారి, కొత్తూరు రమేష్, ఐత రమేష్, మండల అధ్యక్షులు జుట్టు సతీష్, మూలి మహేష్, పోతుగంటి శ్రీకాంత్, నాగభూషణ్, కిన్నెరి రాజు, తుడుం శ్రీనివాస్, అబ్బు రమేష్, ప్రేమ్ కుమార్, యాచారం పాండు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి కిట్ ఆర్టికల్స్ పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ సిబ్బందికి చలి, వర్షానికి, ఉన్ని దుప్పటి, వులేన్ జాకెట్, కాటన్ టీ-షర్ట్, రెయిన్ కోట్, స్పెషల్ పార్టీ సిబ్బంది కోసం హవర్ సాక్స్ (వాటర్ ప్రూఫ్) తదితర కిట్ ఆర్టికల్స్ లను సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ సిబ్బందికి అందజేశారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో పనిచేసే పోలీసూ సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత నిస్తామని, వాతావరణ మార్పులు, శ్రమతో కూడిన విధులను దృష్టిలో ఉంచుకుని ఈ వస్తువులను అందించినట్లు తెలిపారు. ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల సైతం ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్ లు పాల్గొన్నారు.

## సీఎంపిఎఫ్ పై సమీక్ష సమావేశం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి ఏరియాలోని ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్ అధ్యక్షతన సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ 1 హరి పచోరి ఏరియాలోని యూనియన్ నాయకులు, ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త పెన్షన్ స్కీం ప్రావిడెంట్ ఫండ్, సిఎంపిఎఫ్ (భవిష్యనిధి) అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా సీఎంపిఎఫ్ అధికారులు రివైజ్డ్ పిపిఓ (పెన్షన్ పేమెంట్ ఆర్డర్) పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్య నారాయణ, ఇంచార్జ్ పర్సనల్ మేనేజర్ ఆసిఫ్, సీఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ 2 కే గోవర్ధన్, సింగరేణి ఏరియా సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, ఏఐటియుసి రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్య దర్శి ఎండి అక్బర్ అలీ, జిఎం స్ట్రక్చరల్ కమిటీ సభ్యుడు సివి రమణ, యూనియన్ నాయ కులు లింగయ్య, అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లుకు ఇసుక కొరత లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీజీఎండీసీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తానికి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు కేవలం నల్గొండ నుంచి వస్తున్న ఇసుకకు ఒక్క మెట్రిక్ టన్నుకు రవాణా చార్జి కింద 1200 చెల్లించి గ్రామ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకొని వస్తే ఇసుకను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇసుక మాఫియాను తొలగించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. మెదక్ జిల్లాకు 9వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ప్రస్తుతం వివిధ దశలలో ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, టి ఎస్ ఎం డి సి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు

## నే డే రాంపూర్‌లో వైద్య శిబిరం ప్రారంభం

**టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి.**

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం రాంపూర్ గ్రామంలో లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వ హించడం జరుగుతుందని కరపత్రం విడుదల చేయడం జరిగిందనీ మోహన్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మందులను ఉచితంగానే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు .విడుదలవారీగా మండలంలోని అన్ని గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని మండల ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్, రాంపూర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నల్ల నేలపై విప్లవాల రాగాలు పలికించిన నేత గుండా మల్లేష్

### లారీ క్లీనర్ నుండి ఎమ్మెల్యే వరకు ఆయన ప్రస్థానం



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

నల్ల మీద పై విప్లవాల రాగాలు పలికించిన నేత, బెల్లంపల్లి శాసనసభ నియోజకవర్గ తొలి ఎమ్మెల్యే గుండా మల్లేష్ అని జిల్లాలోని తాండూర్ మండల సిపిఐ కార్యదర్శి కొండు బానేష్ తెలిపారు. జిల్లాలోని తాండూరు మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో సోమవారం గుండా మల్లేష్ 5వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గుండా మల్లేష్ చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బానేష్ మాట్లాడుతూ, తాండూర్ మండలం రేచని గ్రామంలో జన్మించిన గుండా మల్లేష్ రాజకీయ అరంగేట్రం పోరాటాలతోనే ప్రారంభమైందని తెలిపారు. 1967-68లో బెల్లంపల్లిలో లారీ ట్రాన్స్ పోర్ట్ లో క్లీనర్ కం డ్రైవర్ గా పనిచేసి ఆయన వేతనాలు కొరకు జరిగిన ఉద్యమానికి నాయకత్వం వహించారని గుర్తు చేశారు. అనంతరం కొద్ది రోజులు సింగరేణి కార్మికుడిగా విధులు నిర్వహించిన ఆయన సిపిఐ లో చేరి, పూర్తిస్థాయిగా పనిచేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పేదల పక్షాన అనేక భూ పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. అనాటి నుండి ఆయన ఊపిరి ఉన్నంతవరకు ఉ ద్యమాలే ఊపిరిగా పనిచేశారని కొనియాడారు. తొలిసారిగా 1978లో ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలై అనంతరం 1983, 1985,1994లో జరిగిన ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అదేవిధంగా 2009లో నూతనంగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గెలుపొందారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలోనూ ఆయన చెరగని ముద్ర వేశారన్నారు. సిపిఐ శాసనసభ పక్ష నేతగా తెలంగాణ వాణిని ఢిల్లీలో బలంగా వినిపించారని, శ్రీకృష్ణ కమిటీ ముందు తెలంగాణ వాదనను బలంగా వినిపించారని తెలిపారు. సిపిఐ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ లో చురుగ్గా పనిచేసిన ఆయన అంచలంచెలుగా జాతీయస్థాయి రాణించారన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన గుండా మల్లేష్ అనేక బాధ్యతలు నిర్వర్తించారన్నారు. అసంఘటిత, సంఘటిత రంగ పోరాటాల్లో తనదైన పాత్ర పోషించారని, రైతాంగ సమస్యల సాధనకై ఆయన రాష్ట్రంలో అనేక జిల్లాలో జరిగిన పోరాటాలలో పాల్గొన్నారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా వ్యవహరించే ఆయన తన ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరి కష్టాలు తెలుసుకొని, అక్కడికక్కడే వాటిని పరిష్కరించేవారన్నారు ఎన్నికలయ్యాక పార్టీల. ఎన్నికలు అయ్యాక పార్టీల గురించి ఆలోచించవద్దని, ప్రజల సంక్షేమమే ధ్యేయం కావాలని చెప్పేవారని తెలిపారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన గుండా మల్లేష్ ఏనాడు హంగు అర్భాటాలకు పోకుండా అవినీతికి అమడ దూరంలో సాదాసీదా జీవనం గడపిన గొప్ప నాయకుడని కొనియాడారు. కార్మిక, కర్షక, గిరిజన, మహిళల సమస్యలపై పెద్ద ఎత్తున పోరాడిన సిపిఐ నాయకుడు గుండా మల్లేష్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వాసాల నాగరాజు, కోశాధికారి పట్టి శంకర్, నీలాయ పల్లి గ్రామ కార్యదర్శి ఎడ్ల గోపాల్, చంద్రపల్లి గ్రామ కార్యదర్శి కొండు సాయికుమార్, బోయపల్లి గ్రామ కార్యదర్శి ఎలిగేటి భీమేష్, కిష్టంపేట గ్రామ కార్యదర్శి మీసాల సన్యాసి, తాండూరు గ్రామ కార్యదర్శి కరువేన కళావతి, నాయకులు ఇందారపు పోషం, ముత్తె శంకర్, ఎడ్ల బాపు, కాలువ రాగులయ్య, నామని లక్ష్మయ్య, కమ్మరి చంద్రయ్య, బొంతల భూమయ్య, ఎడ్ల రాజేష్, ఎండి సలీం, పొట్ట భీమక్క, ధర్మరాజుల కృష్ణవేణి, వి లక్ష్మి, సరిత, ఉప్పుట్ల రాజమ్మ, ప్రవళిక, భారతి, బాలక్క, లక్ష్మి, సత్తయ్య లు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కలెక్టర్, కార్యాలయం ముందు నిరసన



**ములుగు, అక్టోబర్ 13, టైమ్స్ అఫ్ వార్త :**

ములుగు జిల్లా కలెక్టరేట్ ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చేతల్ల రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ..అక్టోబర్ 7, 2025 న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాలు పడడాన్ని నిరసిస్తూ ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అతిథి దళిత రత్న నెమలి నర్సయ్య మాదిగ మ్మార్పీఎస్ జాతీయ నాయకులు హాజరై మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసింది. దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందిఅన్ని. అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారు. అన్నికావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. అలాగే దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి. అన్ని అందుకోసం సుప్రీం కోర్టులో అనుభవం కలిగిన ప్రజస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డు జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలి అన్ని అలాగే ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థల్లో పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి అన్ని ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోని తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం అని ములుగు జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం అనంతరం ఏవో కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు వావిలాల స్వామి మాదిగ కల్లేపల్లి రమేష్ మాదిగ ములుగు మండల ఇన్చార్జి మరాఠీ రవీందర్ మాదిగ ఎమ్మెస్ పి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు కడప శ్యామ్ మాదిగ ఎంఎస్పి జిల్లా కార్యదర్శి కస్తూరి చిరంజీవి నాయకపోడ్ ఆదివాసి నాయక కోడ్ దెబ్బ మహిళా విభాగం జిల్లా నాయకురాలు ఎరకలి హక్కుల పోరాట సమితి జగన్నాథం సాంబయ్య ఎరుకల ఎమ్మా ర్పీఎస్ ఏటూర్ నాగారం మండల అధ్యక్షులు ఎంపల్లి జాషువా మాదిగ ఎమ్మెస్పీ కన్నయ్య గూడెం మండల అధ్యక్షులు చిట్యాల నరేష్ మాదిగ జన్ను సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కేశపాక ఈశ్వర్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే రైతు మొండి ఆత్మహత్య

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే రైతు గడల మొండి ఆత్మహత్య చేసుకున్నాడని సిపిఎం చెన్నూరు మండల కార్యదర్శి బొడెంకి చందు ఆరోపించారు. సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం రైతు మొండి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ, చెన్నూరు పట్టణానికి చెందిన రైతు గడల మొండి తన పంట వరద ముంపులో నష్టపోవడం మూలంగా అప్పులు చెల్లించలేని దుస్థితి ఏర్పడడంతో గడ్డి మందు తాగి చనిపోవడం జరిగిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరద ముంపుల్లో నష్టపోయిన రైతులను ఆదుకుంటే, ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. గత ఐదు ప్రాంతంలోని వేమనపల్లి, కోటపల్లి, చెన్నూరు, జైపూర్ రైతాంగం ప్రాణహిత, కాళేశ్వరం తోపాటు భారీ వర్షాలతో వరద ముంపులో పంటలు నష్టపోయి, లక్షలాది రూపాయలు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం ఒక రూపాయి సైతం రైతులకు నష్ట పరిహారం చెల్లించలేదని ఆరోపించారు. రైతులు అప్పుల పాలై, ఏం చేయాలో తెలియక అనేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వాలు చోద్యం చూస్తూ ఉన్నాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వాలు సకాలంలో స్పందించి, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇచ్చి భరోసా కల్పిస్తే నేడు ఒక కుటుంబం అనాధ కాకుండా పోయేదన్నారు. రైతు ఆత్మహత్యలు ప్రభుత్వాలు చేసిన హత్యలే అని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి ఉంటే వెంటనే చనిపోయిన రైతు మొండి కుటుంబాన్ని ఆదుకొని, 60 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ఐదు సంవత్సరాలుగా



నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇచ్చి, వారు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు దాసరి రాజేశ్వరి, శ్యామల, ఉమారాణి, కరీంబి, సీడం సమ్మక్క, కుందారపు చంద్రన్న, బోయిరే రమాదేవి లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
14-10-2025


## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**



టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ అక్టోబర్13

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉట్నూరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల మండలం మందమర్రి గ్రామానికి చెందిన అమృత తనకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా మంజూరు కోరుతూ అర్జీ సమర్పించారు. నార్నూర్ మండలం భీంపూర్ గ్రామానికి చెందిన తిరుపతి తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నార్నూర్ మండలం ఉమ్రి గ్రామానికి చెందిన సునీల్ తనకు ఎంబిబిఎస్ చదువుల కొరకు ఫీజు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండల కేంద్రానికి చెందిన సవర్ణ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జి సమర్పించారు. గాదిగూడ మండలం రాయిగూడ గ్రామానికి చెందిన ఆత్రం సునీబాయి తనకి సోలార్ యూనిట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సంబంధిత సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కారం పరిష్కరించడం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి సంబంధించిన భూ సమస్యను అతి తక్కువ సమయంలో పరిష్కరించినందుకు గాను సంబంధిత గ్రామస్తులు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి, మొక్కను అందించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులు, మొఖా, సర్వే నెంబర్లు ఇతర పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, ఇందు కొరకు రాజస్వ మండల అధికారి, తహశీల్దార్, ఆర్ఐ లతో బృందాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మిస్సింగ్ సర్వే నెంబర్, ప్రాంతాల మార్పు, ప్రభుత్వ భూములు, సాదాబైనమా, అటవీ భూములు, హద్దుల నిర్ధారణ, ఇతర భూములకు సంబంధించి భూ భారతి కార్యక్రమంలో పొందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. భూ వివాదాలపై న్యాయస్థానం కంటే ముందు తమను సంప్రదిస్తే సమగ్ర విచారణ జరిపి అసలైన పట్టదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, న్యాయస్థానాలలో కొనసాగుతున్న భూ వివాదాలకు సంబంధించిన కేసులపై ఎలాంటి చర్యలు తీసుకోబడవని సూచించారు. జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన 457 ఎకరాలకు సంబంధించిన 170 కుటుంబాలు దాదాపు 100 సంవత్సరాలుగా భూ సమస్యలతో బాధపడుతున్నారని, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హెూమియోపతి వైద్యం ఉత్తమం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హెూమియోపతి వైద్యం మెరుగైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెూమియోపతి వైద్య శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా డాక్టర్ అనిత, వైద్య శిబిరం ఇంచార్జ్ డాక్టర్ స్పందనలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భారతీయ వైద్య విధానం ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హెూమియోపతి మెరుగైన వైద్య విధానం అని తెలిపారు. ఆయుర్వేదం, యునాని, అల్లోపతి లాంటి అనేక ప్రత్యామ్నాయ వైద్య విధానాలతో వ్యాధులను నియంత్రించవచ్చునని, మధుమేహం, రక్తపోటు, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హెూమియోపతి మెరుగైన ఫలితాలను ఇస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా జాతీయ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. హెూమియోపతి వైద్యం తక్కువ ఖర్చుతో కూడుకుందని, మందుల వినియోగం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవన్నారు. హెూమియోపతి వైద్యం గురించి మీడియా ప్రజలందరికీ అవగాహన కల్పించాలని, ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో డిఆర్‌డిపోల పూర్వ వైభవానికి కృషి

**జిసిసి ఇన్-ఛార్జ్ డిఎం సందీప్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా ప్రతినిధి

ఆదిలాబాద్ అక్టోబర్13



జిల్లాలో గిరిజన సహకార సంస్థ (జీ సి సి)అద్వర్యం లో పనిచేస్తున్న డి ఆర్ డిపో ల కు పూర్వవైభవం తేవడానికి కృషి చెస్తున్నట్లు జిసిసి ఇన్-ఛార్జ్ డిఎం సందీప్ కుమార్ తేలిపారు. టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా ప్రతినిధితో అయాన మాట్లాడుతు జిల్లాలో 110 డి ఆర్ డిపో ల ద్వార అన్ని రకాల నిత్యవాసర సరాకులు పంపిణి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో కొన్ని ప్రాంతల్లో డి ఆర్ డిపో ల భవనాలకు మరమ్మత్తులు చేయడనికి కృషి చేస్తున్నట్లు తెలిపారు."గిరి "బ్రాండ్ ద్వార ఆశ్రమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు నాన్యమైన కరము, పసుపు, సబ్బులు, ఈతర వస్తువులు పంపిని చేస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమరు యాభై వేల మంది విద్యార్థులకు గిరిజన సహకార సంస్థ జిసిసి ద్వార సేవలు చేస్తున్నట్లు తెలిపారు.జి సి సి ఉద్యోగుల సమిష్టి కృషి తో భవిష్యత్ లో సంస్థ కు పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తున్నట్లు ఉట్నూర్ అయి తి ది ఏ పీవో ఖుష్బా గుప్త సహకారంతో ని బలోపితం చేయడనికి క్రుషి చేస్తున్నట్లు డిఎం తేలిపారు.

## తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఏపీఎం ల సమీక్ష సమావేశం

**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



ఈరోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం కేంద్రం లో ఎమ్మెల్యే గారికి క్యాంపు కార్యాలయంలో అన్ని మండలాల ఏపీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐకెపి సెంటర్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ, కనీస వసతులను కల్పించి చూసుకోవాలని అధిక ారులను ఆదేశించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని అన్ని మండలాల ఏపిఎం లు పాల్గొన్నారు.

# బడే నాగజ్యోతి మేడారం పనులపై విమర్శించడం సరైంది కాదు

**ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని**

ములుగు, అక్టోబర్ 13, టైమ్స్ అఫ్ వార్త :

ములుగు మండల కేంద్రంలో మహిళా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని గారు విచ్చేసి మేడారం జాతర అభివృద్ధిని ఓర్చుకోలేని కొందరు బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు సీతక్క గారి మీద మరియు కాంగ్రెస్ పార్టీ మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఈ సందర్భముగా గుంటోజు పావని గారు మాట్లాడుతూ మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లుల ప్రత్యేకతను ప్రపంచానికి చాటడానికి 150 కోట్లతో అభివృద్ధి చేస్తుంటే ఓర్చుకోలేని బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు కావాలని సీతక్క గారి మీద అసత్య ఆరోపణలు చేస్తున్నారు. బి.ఆర్.ఎస్.పార్టీ అంటేనే కాంట్రాక్టుల కోసం, డబ్బుల దండుకోవడం కోసం పని చేస్తారు, కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలోనే దాదాపు వేల కోట్ల స్కాం చేసిన ప్రభుత్వం బి.ఆర్.ఎస్.ప్రభుత్వం అని, అంతేకాని కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టుల కోసం పని చేయదు అని, అభివృద్ధి కోసమే పని చేస్తుంది అని అన్నారు. దొరల అహంకారంతో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భద్రాచలం రాములవారికి ముత్యాల తలంబ్రాలు తెచ్చిన, ఇంద్రకీలాద్రి అమ్మవారికి ముక్కు పుడక ఇచ్చిన కానీ ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క - సారలమ్మ దర్శన కోసం రాకుండా ఆదివాసీలను అగౌరవపరిచాడు, అప్పుడు బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులకు ఆదివాసీ అస్తిత్వం గుర్తుకురాలేదా అని అన్నారు. మంత్రి సీతక్క మేడారం జాతర కోసం ప్రత్యేక నిధులు తెచ్చి, మేడారం జాతర అభివృద్ధి చేస్తుంటే ఓర్చుకోలేక కావాలని అసత్య ప్రచారాలు చేయడం దారుణం అని అన్నారు. ఇకనైనా అసత్య ప్రచారాలు చేయడం మానుకొని అభివృద్ధికి సహకరించండి అని అన్నారు.



## గుండా మల్లేష్‌కు ఘన నివాళులు

**నల్ల నేలపై విప్లవాల రాగాలు పలికించిన గుండా మల్లేష్**

**లారీ క్లీనర్ నుండి ఎమ్మెల్యే వరకు ఆయన ప్రస్థానం**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

నల్ల మీద పై విప్లవాల రాగాలు పలికించిన నేత, బెల్లంపల్లి శాసనసభ నియోజకవర్గ తొలి ఎమ్మెల్యే గుండా మల్లేష్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ తెలిపారు. జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం బెల్లంపల్లి సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన నిర్వహించిన గుండా మల్లేష్ 5వ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ముందుగా గుండా మల్లేష్ చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ, అమరజీవి గుండా మల్లేష్ సామాన్య రైతు కుటుంబంలో పుట్టి, సిపిఐ లో అంచలంచలుగా ఎదిగి, నాలుగుసార్లు బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా బెల్లంపల్లి నియోజకవర్గం ప్రజలకు, ఆసిఫాబాద్ నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించారని తెలిపారు. గుండా మల్లేష్ తన తుది శ్వాస వరకు బడుగు బలహీన పేద వర్గాల ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయన లేని లోటు ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు తీరని లోటుగా ఏర్పడిందన్నారు. 1983, 85, 94, కొత్తగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గంలో మొత్తంగా నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిచిన గుండా మల్లేష్ పేద ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ఆయన అవినీతికి తావు లేకుండా నిస్వార్థంగా ప్రజాసేవకు పాటుపడారని ఆయనను ఆదర్శంగా తీసుకొని, పార్టీ శ్రేణులు సైతం నిస్వార్థంగా ప్రజా ప్రయోజనాలకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ, ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా శ్రీకృష్ణ కమిటీకి, మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ ల ముందు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను సిపిఐ పార్టీ శాసనసభ నేతగా తెలంగాణ వాదాన్ని వినిపించి, రాష్ట్ర సాధనలో తన శక్తివంచనకు తావులేకుండా పోరాటం చేసి, స్వరాష్ట్రం స్వరాష్ట్ర సాధనకు కీలక పాత్రను నిర్వహించారని గుర్తు చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజాసంఘాల నిర్మాణంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఏనలేని సేవలందించిన గుండా మల్లేష్ లేని లోటు చాలా ఎవరు తీర్చలేరన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎక్కడ బూటకపు ఎన్కౌంటర్లు జరిగినా అమరుల ప్రార్థివ దేహాలను వారి కుటుంబాలకు అప్పగించి, అంతమయాత్ర పూర్తయ్యే వరకు అక్కడే ఉండా వారని, కార్మికుల కోసం, కర్షకుల కోసం, అసంఘటిత సంఘటిత కార్మికుల కోసం రాజీ లేని పోరాటాలు చేశారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల ఆశయ సాధనకు గుండా మల్లేష్ పాటుపడ్డారన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య మాట్లాడుతూ, ప్రజా పోరాటాలలో గుండా మల్లేష్ లేని లోటు ఎవరు తీర్చలేరని తెలుపుతూ, ఆయనతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కామెర మల్లయ్య, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, మహిళా సమైఖ్య సీనియర్ నాయకురాలు గూండా సరోజ, జిల్లా అధ్యక్షుడు బొల్లం సోనీ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్, అంబేద్కర్ బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండా చంద్ర మాణిక్యం, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు డిఆర్ శ్రీధర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రత్నం రాజ, అంకుశం, సీనియర్ మూల శంకర్ గౌడ్, బెల్లంపల్లి పట్టణ కౌన్సిల్ సభ్యులు బండారి శంకర్, శనిగారపు రాజేందర్, స్వామి దాస్, రత్నం ఐలయ్య, ప్రభుదాస్, గుండా ప్రశాంత్, శంకర్, గోలేటి రాయలింగు, కే తిరుపతి, బియ్యాల పద్మ, బూర్ల సమ్మయ్య, లక్ష్మీ కిరణ్ లు పాల్గొన్నారు.

## పారదర్శకంగా నూతన డిసిసి అధ్యక్షుని ఎంపిక జరుగుతుంది

**సంఘటన్ సృజన్ అభియాన్ కు విస్తృత ప్రచారం కల్పించాలి**

**ఎఐసి సి పరిశీలకులు శరత్ రౌత్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)




ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పారదర్శకంగా కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుని ఎంపిక చేయడం కోసం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏఐసిసి పరిశీలకులు శరత్ రౌత్ అన్నారు. ఈ కార్యక్రమానికి మీడియాలో విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆయన అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సోమవారం నాడు జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమ మొదట గుజరాత్ లో విజయవంతంగా నిర్వహించిన తరువాత ,మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్,పంజాబ్, ఝూరండ్,రాజస్థాన్ రాష్ట్రాల్లో పార్టీ శ్రేణుల నుండి అభిప్రాయం సేకరించి డిసిసి అధ్యక్షులు ఎంపిక చేసినట్టు ఆయన చెప్పారు. ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడం కోసం, దేశవ్యాప్తంగా యువతను కలవడం కోసం భారతదేశము యొక్క సమైక్యత సమగ్రత కోసం భారత్ జోడో యాత్రని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు మరియు మణిపూర్ నుంచి ముంబై వరకు చేపట్టి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను కలిశారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. యువ నాయకులు రాహుల్ గాంధీ ఆలోచన ప్రకారం పార్టీలో సంస్కరణలు తీసుకురావడంలో భాగంగా డిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామాలలో తాను పర్యటిస్తానని అందరి అభిప్రాయాలు తెలుసుకుని డిసిసి అధ్యక్షుని ఎంపికలో యువతకు ప్రాధాన్యత ఇస్తూ, ఓబీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల నుండి ఆరుగురు పేర్లు ఏఐసిసికి పంపిస్తామని, వారిలో ఒకరిని డిసిసి అధ్యక్షునిగా ఎఐసిసి ఎంపిక చేస్తుందని ఆయన తెలిపారు. పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు పౌర సమాజం ఎన్జీవోలను కలుస్తానని, ఎవరైనా తమ అభిప్రాయం తెలుపవచ్చుని ఆయన అన్నారు. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయం ప్రకారం ఉత్తమమైన వ్యక్తులను తాను సెలెక్ట్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పార్టీ కోసం లాభాపేక్ష లేకుండా పనిచేసే వారిని, అబివృద్ధి కోసం పనిచేసే వారిని ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి ఇటు ప్రభుత్వము ఇటు పార్టీ కూడా పటిష్టం అయ్యేవిధంగా డిసిసి అధ్యక్షుని ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఏఐసిసి జనరల్ సెక్రటరీ చకిలం రాజేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ ప్రగడ కిషన్ రావు, ఒబిసి రాష్ట్ర నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, బ్లాక్ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, యూనియన్ గౌరవాధ్యక్షుడు భూపాల్**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు ) నిజామాబాద్ జిల్లా 7 మహాసభ సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు భూపాల్ హాజరయ్యారు. సిఐటియు జిల్లా నాయకులు షాదుల్లా అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు జిల్లాలోని ఏఎన్ఎంలు, ఫార్మసిస్టులు, ల్యాబ్టెక్నీషన్ లు ఆరోగ్య మిత్రాలు, 104 ఉద్యోగులు తదితర రంగాల నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ.. మెడికల్ డిపార్ట్మెంట్లోని కాంట్రాక్టర్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అందరికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఏఎన్ఎంల పని భారం తగ్గించాలని, 1930 ఏ ఎన్ ఎం పోస్టులు, 2300 నర్సింగ్ ఆఫీసర్స్, 1284 ఎల్ టి, 735 ఫార్మసిస్ట్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఆరోగ్య శ్రీ మిత్రల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగులందరికీ జీతాలు ఇవ్వాలని, స్వంతజిల్లాలో నియమించాలని కోరారు. వైద్య ఆరోగ్య రంగానికి బలమైన ఆయువు పట్టుగా ఉండి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఎంలు రెండు దశాబ్దాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న నేటికీ రెగ్యులర్ కాకపోవడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఏఎన్ఎంలు ఏకకాలంలో 36 రకాల రికార్డులు ఆన్ లైన్ లో,ఆఫ్ లైన్ లో నమోదు చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైద్య ఆరోగ్య పథకాలను సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని అన్నారు. గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలకు 8,9,10 పి.ఆర్.సి ల ప్రకారం బేసిక్ పై ఇచ్చారు. కానీ ప్రస్తుతం తెలంగాణలో తొలి పిఆర్సి బేసిక్ పే ఇవ్వకుండా 30% వేతనాలు పెంచడం వలన ఏఎన్ఎంలు ప్రతినెలా 5 వేల రూపాయలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే బేసిక్ పై ప్రకారం వేతనాలు పెంచి ఇవ్వాలని అన్నారు. రెండవ ఏఎన్ఎంలు, ఈ.సీ ఎ.ఎన్.ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న కనీస వేతనాలు ఇవ్వకుండ, రెగ్యులర్ చేయకుండ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే వీరందరిని ఎలాంటి షరతులు లేకుండ యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కారం చేయకుంటే భవిష్యత్తులో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, మురళి, సావిత్రి, ధనలక్ష్మి, రాము గౌడ్, జీవన్ రెడ్డి, టి. రమేష్, సురేష్, ప్రసాద్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యలో సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన కలెక్టర్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.**



జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నీట్ పరీక్షలో 432 మార్కులు సాధించి, నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిన జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల,కళాశాల విద్యార్థిని సఫురా ఫాతిమా ను సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎన్ రాజేశ్వరి, ప్రాంతీయ స్థాయి సమన్వయకర్త డాక్టర్ రాజేందర్ లతో కలిసి శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రానికి చెందిన సఫురా ఫాతిమా మంచిర్యాల పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యను అభ్యసించి, అత్యున్నత ప్రతిభ కనబరిచి వైద్య కళాశాలలో సీటు పొందడం అభినందనీయమని తెలిపారు. నాణ్యమైన విద్య అందించి, మైనారిటీ విద్యార్థులను శక్తివంతం చేయడంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. బి షఫియుల్లా దార్శనిక నాయకత్వంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలు నాణ్యమైన విద్యతో మైనారిటీ విద్యార్థులను శక్తివంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు ఎండి తాహరుద్దీన్, అబ్దుల్ నజీర్, విద్యా సమన్వయకర్త ఎండి రిజ్వాన్, కళాశాల ప్రిన్సిపాల్ ఎం సంధ్య, విద్యార్థిని తల్లిదండ్రులు ఎండి అసద్ ఖాన్, విద్యార్థిని తల్లి హాజరయ్యారు.

# కేకే ఓసీపీని సందర్శించిన డైరెక్టర్ వెంకటేశ్వర్లు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



ఏరియాలోని కేకే ఓసిపి ని సోమవారం సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ కే వెంకటేశ్వర్లు, ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ స్థితిగతుల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓసిపి ఆవరణంలోని పివోబి ప్లాంట్ ను, ఓసిపి వ్యూ పాయింట్ ను సందర్శించి, మైనింగ్ కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓసీపీ కి చెందిన కన్వేయర్ ఆపరేటర్ దొమ్మటి రవీందర్ కుమారుడు దొమ్మటి ప్రవీణ్ కుమార్ ఎక్సైజ్ శాఖలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (గ్రూప్ 1) పోస్టుకు ఎంపికైన సందర్భంగా ప్రవీణ్ ను శాలువతో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కృషి, పట్టుదలతో ఏదైనా సాధ్యమని, ఈ విజయాన్ని అందరు ఉద్యోగులు, కార్మికులు ప్రేరణగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఎం మల్లయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్ వెంకట వంశీధర్, మేనేజర్ కే రామరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సిపిఆర్‌తో బాధితుల ప్రాణాలు కాపాడవచ్చు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ప్రతి ఒక్కరు సిపిఆర్ చేయడం తెలుసుకోవాలని, సిపిఆర్ తో సరైన సమయంలో బాధితులను కాపాడవచ్చునని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత కార్యాలయ సముదాయ భవనంలో సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, వైద్యాధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా సిపిఆర్ ప్రాముఖ్యత, సిపిఆర్ చేయడం పై వైద్యాధికారులు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, సిపిఆర్ అత్యవసర సమయంలో గుండె ఆగిన వ్యక్తికి వెంటనే చేయవలసిన ప్రాణ రక్షణ చర్య అని తెలిపారు. సిపిఆర్ తో రక్తప్రసరణ పునరుద్ధరించడం జరుగుతుందని, మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శ్రీలత, ప్రత్యూష, కోటేశ్వరరావు, సుధాకర్ నాయక్, ప్రసాద్, ప్రోగ్రాం అధికారి శివ ప్రతాప్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



వివిధ సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు చేస్తున్న దరఖాస్తులపై సంబంధిత శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం గద్దరాగడి గ్రామానికి చెందిన కట్కూరి దేవేందర్ రెడ్డి తాము గతంలో 6 మంది కలిసి భూములు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నామని, రెవెన్యూ శాఖ జారీ చేసిన పట్టాలో విస్తీర్ణం వివరాలు తప్పుగా నమోదు చేయడం జరిగిందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రామకృష్ణాపూర్ ప్రాంతానికి చెందిన మారుపెల్లి పోచమ్మ తన భర్త మరణించినందున వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం పోతనపల్లి, ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులు తమ భూములు గొల్లవాగు ప్రాజెక్టులో ముంపుకు గురయ్యాయని, ఈ క్రమంలో తమ గ్రామానికి కేటాయించిన ప్రయోజనాల వివరాలు అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం 11వ వార్డుకు చెందిన కల్వల ప్రేమలత ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేర్లు వచ్చినప్పటికీ, కొందరు కక్షపూరితంగా ఇండ్ల పట్టా రాకుండా అడ్డుకుంటున్నారని, తనకు ఇందిరమ్మ ఇండ్ల పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన మంద అనిత మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలోని వెంకటేశ్వర, తిరుమల టౌన్ షిప్ కాలనీవాసులు తమ కాలనీలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన సోదర అంకమ్మ తనకు తనకు అంగన్వాడి కేంద్రంలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం రాజారాం గ్రామానికి చెందిన సూదు బాపు తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేస్తారు. ప్రజావాణి కార్యక్రమంలో 43 దరఖాస్తులు అందాయని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కాశీ సతీష్ కుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా జిల్లాలోని బెల్లంపల్లికి చెందిన కాశీ సతీష్ కుమార్ నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి, ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి ల ఆధ్వర్యంలో సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి పట్టణానికి చెందిన కాశీ సతీష్ కుమార్ ను రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు. ఈసందర్భంగా సతీష్ చేస్తున్న సేవలను గుర్తించి, ఆయనకు పదవి బాధ్యతలు అప్పగించడంతోపాటు ముఖ్య అతిథులు రిటైర్డ్ జడ్జి నేరెళ్ల మల్యాద్రి, సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ భూపాల్, సీనియర్ హైకోర్టు న్యాయవాది నర్సింగరావు చేతులమీదుగా సతీష్ కుమార్ శాలువతో ఘనంగా సత్కరించి, జ్ఞాపకం అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామానికి సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించాలని, ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు ప్రజా సమస్యల కోసం పనిచేస్తూ, రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని నిర్మూలనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లపు వెంకటేశం, జాతీయ ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టేకోలా, సినీనటుడు రాజు కిరణ్, రాష్ట్ర కార్యదర్శి కండె సాగర్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మల్లపు రాజు ప్రకాష్ పటేల్, మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ బెంజిమెన్ లు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతకై ఎస్బిఐ ప్రత్యేక అవగాహన సదస్సు..

**ఆర్థిక భద్రత, సైబర్ మోసాలపై అవగాహన...**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



మహిళలు,స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్తులలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించే లక్ష్యంతో ఎడపల్లి ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ఎడపల్లి మండలంలోని ధర్మారం గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆర్థిక జ్ఞానం కలిగి ఉండటం వలన మహిళలు భవిష్యత్తులో ఎదురయ్యే ఆర్థిక సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించు కోగలరని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఎఫ్ఎల్ కౌన్సిలర్ పవన్‌కుమార్ హాజరయ్యారు. ఆయన మహిళలకు బీమా పథకాల ప్రాముఖ్యత గురించి వివరించారు.ముఖ్యంగా తక్కువ ప్రీమియంతో అధిక ఆర్థిక భద్రతను అందించే ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వంటి ప్రభుత్వ బీమా పథకాల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చేరాలని సూచించారు. అలాగే, ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.ఆన్‌లైన్ లావాదేవీలు జరిపేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పకూడదని సూచించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే, వెంటనే టోల్-ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ అవగాహన సదస్సు ద్వారా మహిళలు ఆర్థిక భద్రతతో కూడిన భవిష్యత్తు కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి పూర్తి మార్గదర్శకత్వం లభించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చందర్, మహిళా సంఘాల ప్రతినిధులు,పోలీస్ సిబ్బందితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తుళ్లూరి ని కలిసిన మండల బిజెపి నాయకులు

**టైమ్స్ ఆఫ్ వార్తా చింతకాని**



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్లూరి వీరేందర్ గౌడ్ ని మండల బిజెపి నాయకులు కొండ గోపి, సత్తెనపల్లి గోపి మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది.

TIMES OF VARTHA (14-10-2025)_times of varha main (13-2).qxd 10/14/2025 6:44 AM Page 7



# మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి




**మార్క్ ఫెడ్ జిల్లా డిఎం అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది**

**ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల పాపయ్య డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లాలో మక్కల సీజన్ ప్రారంభమై సుమారు 20 రోజులు అయినప్పటికిని మక్కల కొనుగోలు కేంద్రాలను ఇది వరకు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు చాలా నష్టపోతున్నార నీ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల పాపయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ కేంద్రంలోని మార్కు ఫైడ్ జిల్లా డిఎం కి అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మక్కలకు కనీసం మద్దతు ధర 2400 ప్రకటించినప్పటికిని రైతుల నుండి వ్యాపారస్తులు తక్కువ ధరలకు కొనడం వల్ల ఆరుగాలం కష్టపడిన రైతన్నలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి మన జిల్లాకు 100 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే కేటాయించాలని మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ప్రభుత్వం 100 కోట్లు కేటాయిస్తే నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి ఉపయోగపడుతుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, ఏఐకేఎంఐ జిల్లా ఉపాధ్యక్షుడు బోరిగాం సాయిలు, జిల్లా నాయకులు నందిపేట దేవన్న, రాపాని గంగాధర్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# "బకాయిలు విడుదల చేయాలి"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




బెస్ట్ అవైలబుల్ స్కీం బాధిత విద్యార్థులు, తల్లితండ్రులు చేపట్టిన ధర్నాలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.., తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ 210 కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద మధ్యతరగతి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు కార్పోరేట్ విద్యను అందిస్తామంటూ గొప్పలు చెప్పుకుంటూ విద్యార్థులను ప్రభుత్వాలు రోడ్డుమీదకి తేవడం దుర్మార్గమన్నారు. కుల సంఘాలకు, మందిరాలకు, ప్రజా ప్రతినిధుల ప్రతినెల జీతా బత్యాలకు, హంగూ ఆర్భాటాలకు, డబ్బులు ఉంటాయి కానీ పేద విద్యార్థులకు విద్యను అందించడానికి మాత్రం రాష్ట్రప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండవా అని అన్నారు. భావి భారత పౌరులకు ఉచిత విద్యను అందించాల్సిన ప్రభుత్వాలు విద్యార్థుల హక్కులను కాలరాస్తూ రోడ్డు మీదకు తేవడం అన్యాయమన్నారు. అటు పాఠశాల, ఇటు కళాశాల, యూనివర్సిటీ విద్యార్థులకు చెల్లించాల్సిన బెస్ట్ అవైలబుల్ స్కీమ్, స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలన్నింటిని పెండింగ్ లో పెట్టి విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వాలు ఆటలాడడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమైందని అందుకే విద్యార్థులు ప్రజానికం గద్దె దించినారని తెలిపారు.నేటి ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్యాన్ని అనుసరిస్తే విద్యార్థులు, ప్రజానీకం గుణపాఠం చెప్తారన్నారు. వెంటనే పెండింగ్ బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులను తిరిగి పాఠశాలలకు పంపించాల్సిందేనని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రెహాన్, సృజన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా ప్రీమియర్ లీగ్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / ఆర్మూర్



ఆర్మూర్ పట్టణం లోని నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ ప్రారంభించి నట్లు పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి తెలిపారు. ఈ ప్రీమియర్ లీగ్లో భాగంగా విద్యార్థులందరికి రకరకాల క్రీడలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి ఏటీఎం శివాజీ పాటిల్ పాల్గొని మాట్లాడుతూ... నారాయణ విద్యా సంస్థలు చదువులోనే కాదు అన్ని రంగాలలో ముందుంటాయని తెలిపారు. విద్యార్థుల శారీరక ఎదుగుదలకు క్రీడలు అవసరమని తెలిపారు. ఈ ఆటలలో పాఠశాల కో ఆర్డినేటర్స్ రాకేష్, ఆజిమ, కల్పన, పాఠశాల డీన్ చిన్నరాజు, శైలజ, స్రవంతి పాఠశాల ఏవో నవీన్, వ్యాయామ ఉపాధ్యాయులు మీనా, మోహన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురికి రిమాండ్...

**ఆన్‌లైన్ మట్కా నిర్వాహకుడు అరెస్ట్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో బోధన్ మెజిస్ట్రేట్ ఒకరోజు రిమాండ్ను విధించారు.ఎడపల్లి పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన షేక్ సలీం,సయ్యద్ మెహతార్,అలీన సుభాష్లను బోధన్ కోర్టులో హాజరుపరచగా,జడ్జి వారికి ఒకరోజు జైలు శిక్షను ఖరారు చేశారు.ఇదిలా ఉండగా,ఎడపల్లి మండలంలో ఆన్లైన్ మట్కా నిర్వహిస్తున్న ఒక వ్యక్తిని ఎడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మండలంలోని జానకంపేట్ గ్రామానికి చెందిన షేక్ అమీర్ అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్ ద్వారా ఆన్లైన్ మట్కాఆడిపిస్తూ పట్టుబడినట్లు ఎడపల్లి ఎస్సై రమ తెలిపారు.అతనిపై 9(2) టిఎస్ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# గిరిరాజ్ కళాశాలలో 'మెంటల్ వెల్నెస్, మెంటల్ హెల్త్ అవగాహన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో ఎన్.జి.ఓ. లయన్స్ క్లబ్ సంస్కృతి, హైదరాబాద్, ప్రభుత్వ ఆరోగ్యశాఖ నిజామాబాద్ వారి సహకారంతో సోమవారం విద్యార్థులకు మెంటల్ వెల్నెస్ అండ్ మెంటల్ హెల్త్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యం కాపాడుకుంటేనే ఏదైనా సాధించగలమని, విద్యార్థులు మంచి జీవన శైలిని అలవర్చుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి డాక్టర్ రవితేజ, మానసిక వైద్య నిపుణులు మాట్లాడుతూ 'సెల్ ఫోన్' మానవాళికి వరం, శాపంగా మారుతుందని అన్నారు. విద్యార్థులు సమయపాలన లేకుండా సెల్ ఫోన్ తోనే గడపడం వల్ల అనేక మానసిక రుగ్మతలు, మానసికమైన రోగాలు వస్తున్నాయని, వాటిని అధిగమించడానికి మార్గాలను వివరించారు. ఆరోగ్యశాఖ ట్రైనర్స్ సులోచన, వెంకటేశ్వర్లు మానసిక ఆరోగ్య విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగరత్నం, అకాడమిక్ కోఆర్డినేటర్ నహేద బేగం, పీఆర్.ఓ. డాక్టర్ దండుస్వామి, ఎన్.సి.సి. అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రామస్వామి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, నాగజ్యోతి, రజిత, సుధాకర్, దస్తప్ప, నరేష్ కుమార్, వెంకట రమణ, ఫిజిక్స్ విభాగం అధిపతి రామకృష్ణ, అధ్యాపకులు శ్రీనివాస్, శమంత, రాధిక, అర్చన, కె. గంగాధర్, విద్యార్థులు, ఎన్.సి.సి. కెడేట్స్, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్ పాల్గొన్నారు.

# పోలీస్ శిక్షణ కేంద్రాన్ని పర్యవేక్షించిన నిజామాబాద్ సీపీ సాయి చైతన్య....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సోమవారం ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జానకంపేట్ వద్ద గల పోలీసు శిక్షణ కేంద్రమును ఆకస్మికంగా పర్యవేక్షించారు.కాబోయే పోలీస్ సిబ్బందికి శిక్షణనిచ్చే ఈ కేంద్రంలో సౌకర్యాలు, వసతులు ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు సీపీ ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే శిక్షణార్థులకు అనుకూలంగా ఉండే విధంగా అన్ని అవసరమైన సౌకర్యాలు, వసతులు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందేవారికి శారీరక, మానసిక అభివృద్ధి జరిగేలా వాతావరణం ఉండాలని సీపీ చైతన్య పేర్కొన్నారు. తగిన వసతులు, శిక్షణా పరికరాలు, మరియు శిక్షకులు అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.సీపీ ప్రత్యేకంగా సెంటర్లోని వసతులు, ట్రైనింగ్ సెంటర్ గదులు, వంటశాల, నీటి సరఫరా, టాయిలెట్స్, ఇండోర్ తరగతి గదులు, అవుట్ డోర్ పరేడ్ గ్రౌండ్, ఫైరింగ్ రేంజ్ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం,తక్షణమే కొంతమేర మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సీపీ వెంట బోధన్ ఏసిపి శ్రీనివాస్, బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై రమ, ట్రైనింగ్ సెంటర్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి టైక్వాండో పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి మనస్విని

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జాతీయ స్థాయి అంతర్ పాఠశాలల టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం. మనస్విని ఎంపికైంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ జిల్లా నిర్వాహ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర స్థాయి టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మనస్విని అండర్ 14 బాలికల విభాగంలో తలపడి అద్భుత ప్రతిభను ప్రదర్శించింది. దీంతో తన కేటగిరీలో గోల్డ్ మెడల్ సాధించిన మనస్విని జాతీయస్థాయి పోటీల కు ఎంపికైంది. పంజాబ్ రాష్ట్రంలోని లుధియానాలో జరగనున్న అంతర్ పాఠశాలల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలలో మనస్విని తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనుంది. ఆమెతోపాటు అదే పాఠశాలకు చెందిన శ్రీదేవి సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ ఎం సాయిరెడ్డి వీరిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆస్మా, వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల తర్వాత మీ ఇండ్లకు కారు రావాల్నా..? బుల్డోజర్ రావాల్నా..? మీ చేతుల్లోనే ఉంది

**జూబ్లీహిల్స్ ప్రజలు మోసకారి కాంగ్రెస్ కు బుద్ధి చెప్తారని**

**మీ వైపే చూస్తున్నారు**

**బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,**

**ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ వ్యతిరేకత ఈ ఉప ఎన్నికతో తెలుస్తుందని, ఈ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు సూచిక అని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం సందర్భంగా షేక్ పేట్ డివిజన్ పరిధిలోని పారామౌంట్ గేట్ లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఇంటింటికి వెళ్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని దివగంత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, తెలంగాణ ఏర్పాటులో కేసీఆర్ పడిన కష్టం రాష్టం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలలో ప్రతి ఒక్కరు లబ్ధి పొందారని హైదరాబాద్ అభివృద్ధిలో ఐటీ అభివృద్ధి లో పెట్టుబడులలో కేసీఆర్ ముఖ్య పాత్ర పోషించారని, కాంగ్రెస్ అబద్ధపు మోసాలతో కాలం వెల్లదిస్తుంది, హంగు ఆర్భాటాలు తప్ప అభివృద్ధి లేదు అని కేవలం మాటలు మాత్రమే ఉన్నాయి ఇక మీదట వచ్చేది కేసీఆర్ ప్రభుత్వం అని జీవన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, కాంగ్రెసులో మంత్రుల గొడవలు సెటిల్మెంట్లు ఇవే ఉన్నాయని, పేదలకు కావలసిన కనీస వసతులు కూడా ఇవ్వని



అసమర్ధత ప్రభుత్వానికి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికతో బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
14-10-2025



# టికెట్ ఇస్తే బరిలో నిలుస్తా!.. భారీ మెజారిటీతో గెలుస్తా !

**లక్ష్మీదేవి పేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**

**యువతలో మార్పు తీసుకొస్తా**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త చెవుల జనకరాజు**

టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు జిల్లా ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఇస్తే తాను ఎంపీటీసీగా పోటీలో నిలుస్తానని లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త చెవుల జనక రాజు తెలిపారు. గత కొన్నేళ్లు గా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తాను కృషి చేస్తున్నానని, ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ టికెట్ తాను ఆశిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ములుగు జిల్లా ప్రజల ఆశాజ్యోతి, ప్రస్తుత మంత్రి సీతక్క గెలుపుకు తాను ఎంతగానో కృషి చేశానని ఆయన అన్నారు. డిగ్రీ వరకు చదువుకున్న తాను లోక్ సత్తా జిల్లా స్థాయి నాయకుడిగా పనిచేశానని, అలాగే యూత్ ఫర్ యాంటీ కరప్షన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రజలకు సేవలు అందించినట్లు ఆయన పేర్కొన్నారు. తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఎంపిటిసి టికెట్ ఇవ్వాలని జనకరాజు మంత్రి సీతక్కకు, పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. తనకు టికెట్ ఇస్తే గెలిచి చూపిస్తానని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. చెడు మార్గంలో పోతున్న యువతను సన్మార్గంలోకి తీసుకు వస్తానని ఆయన తెలిపారు.

## ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం లో భాగంగా, చింతకాని మండల పరిధిలోని చిన్నమండవ గ్రామానికి చెందిన గుండ్ల ధనమ్మ, వెంకటేశ్వర్ల ఇంటికి ధర్వాజ నిలపెట్టే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు, సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, పర్చగాని సీతయ్య, వలపట్ల రమేష్, పాస్టర్ తంగిరాల దానియేలు తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల గృహ కల సాకారం అవుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతి దిశగా పటిష్టంగా ముందుకెళ్తోందని పేర్కొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలి

**లిసబ్సిడీ పొందాలంటే పూర్తి వివరాలు అవసరం: హెచ్‌పీ గ్యాస్ సంస్థ**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీలను కొనసాగించాలంటే లిలిహెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ (e-KYC) పూర్తి చేయాలని రామ్ హెచ్‌పీ గ్యాస్ పంపిణీదారులులిసూచించారు. గ్యాస్ డెలివరీ బాయ్‌లు ఇంటికి వచ్చినప్పుడు వారికి సహకరించి ఈ-కేవైసీ పూర్తి చేయాలని వినియోగదారులను కోరారు. ఈకేవైసీ పూర్తి చేసిన అర్హత కలిగిన వారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500కు గ్యాస్ సిలిండర్‌ను పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే, ఐదు సంవత్సరాలు దాటిన కనెక్షన్‌లకు రూ.190 తీసుకుని గ్యాస్ పైపు మార్చడం జరుగుతుందని, ఆ వివరాలు హెచ్‌పీసీఎల్ ప్యాకేజీలో అప్డేట్ చేయబడతాయని పేర్కొన్నారు. ఈ-కేవైసీ చేయించుకోని వినియోగదారులకు భవిష్యత్తులో గ్యాస్ సరఫరాలో ఆటంకాలు కలిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అంతేకాకుండా, ప్రమాదవశాత్తు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా హెచ్‌పీ గ్యాస్, పౌర సరఫరాల సంస్థ, హెచ్‌పీసీఎల్ సంస్థలు బాధ్యత వహించవని తెలిపారు.

## దేవేందర్ సింగ్‌ను అభినందించిన సుప్రీమ్ సీజేఐ బీ. ఆర్. గవాయి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా వాసి ఐన ఎం. దేవేందర్ సింగ్ ఐఏఎస్ మహారాష్ట్ర క్యాడర్ గా రత్నగిరి జిల్లా కలెక్టర్ గా పనిచేసి తాజాగా ముంబై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కార్యదర్శిగా పదోన్నతి పొంది విధులు నిర్వహిస్తున్నారు. అయితే తాజాగా రత్నగిరి జిల్లా మండన్ గడ్ సివిల్ కోర్టును సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీ. ఆర్. గవాయి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ లు ప్రారంభించారు. ఉపముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, ముంబై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రశేఖర్, రత్నగిరి జిల్లా ఇన్చార్జి మంత్రి ఉదయ్ సమంత్, హెూం, రెవెన్యూ మంత్రి యోగేష్ కదం తదితరులు పాల్గొన్న ఈ సభలో సుప్రీం సీజేఐ బీఆర్ గవాయి దేవేందర్ సింగ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు సీజేఐ బీ. ఆర్. గవాయి మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ తండ్రి సొంత తాలూకా మండన్ గడ్ లో 2021లో మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ తో నేను పర్యటించినప్పుడు ఈ తాలూకాలో కోర్టు భవనం లేదని బాధనిపించిందన్నారు. చారిత్రక మూలాలున్న ఈ తాలూకాలో గత 75 సంవత్సరాలుగా కోర్టు భవనం లేకపోవడంతో సివిల్ కోర్టు నిర్మాణానికి 2023 అక్టోబర్ లో అప్పటి ఉ పముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తో భూమి పూజ చేశామన్నారు. దేవేందర్ సింగ్ ఐఏఎస్ హైకోర్టు న్యాయమూర్తుల సలహాతో సంవత్సర కాలంలోనే అన్ని హంగులతో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయడం అత్యంత సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా దేవేందర్ సింగ్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. 2011 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన దేవేందర్ సింగ్ ఐఏఎస్ 2018 లో బీడ్ జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్నప్పుడు ప్రధానమంత్రి ఎక్స్ లెన్స్ అవార్డును, రత్నగిరి జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నప్పుడు ఎన్నికలను అత్యంత విజయవంతంగా జరిపిన అధికారిగా, జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లి లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుని అత్యంత మంచి ఫలితాలు ఇవ్వడంలో కృషి చేసిన అధికారిగా ప్రశంసలు పొందారు. ఎం. దేవేందర్ సింగ్ ఎక్కడ విధులు నిర్వహించినా తన ప్రతిభ, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహిస్తుండడం, తను మన జిల్లా వాసి కావడం గర్వకారణం.

## మందా పార్థివదేహానికి సిపిఐ నేతల నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం నాగిలిగొండ గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ గ్రామ శాఖ సీనియర్ నాయకుడు మందా మనోవాహారావు (70) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. ఆయన పార్థివదేహానికి సిపిఐ పార్టీ జెండా కప్పి పూలమాలలు అర్పించి పార్టీ నేతలు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లికార్జునరావు, మేకల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు. ఇంకా వేముల జానకిరాములు, పదిలం వెంకటనరసయ్య, చాట్ల రమేష్, అవులూరి రామిరెడ్డి, షేక్ జాన్, పంది శేఖర్, చాట్ల మొరాజీ బాబు, కొమ్ము ఫిలిప్ కృష్ణ, మాజీ సర్పంచ్ చాట్ల సురేష్, అరికోట్ల భాస్కర్, చాట్ల శ్రీను, చాట్ల శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఐదు కుటుంబాలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం తిరుమలాపురం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బండి వీరయ్య ఆధ్వర్యంలో ఐదు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు కొత్తగా చేరిన వారిని కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారు బండి వెంకటేశ్వర్లు, బండి ఉదయ్, ఐతం శ్రీను, చాపలమడుగు ప్రభాకర్, ఐతం కాటయ్య, పుట్ట సురేష్

## అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

శివంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమ్మకమైన సమాచారం ఆధారంగా, పంబండ గ్రామానికి చెందిన తాటికొండ శేఖర్ గౌడ్ తన పౌల్ట్రీ ఫారం పక్కన ఉన్న ఇంటిలో అక్రమంగా పీడీఎస్ బియ్యం నిల్వచేసి ఉంచినట్లు తెలిసింది.దీనిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు వెంటనే దాడి నిర్వహించారు.దాడి సమయంలో మొత్తం 12 పీడీఎస్ బియ్యపు సంచులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన బియ్యాన్ని శివంపేట్ పోలీస్ స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ జిల్లాలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తప్పవని అన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎవరూ పాల్పడకూడదని, ఇలాంటి ఘటనల గురించి ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని తెలిపారు.

## పోలీస్ ప్రజావాణిలో 20 ఫిర్యాదుల స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాది దారుల నుంచి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య 20 ఫిర్యాదులను స్వీకరించారు. నిజామాబాదు జిల్లా పోలీస్ కార్యాలయం లో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.

## మహిళపై లైంగిక దాడి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు..

**రూ.15,000 జరిమానా.. జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు.**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



2020 నవంబర్ 10న పకీరానాయక్ (రాములు) గ్రామం సేవాలాల్ తండా మండలం వట్పల్లి అనే వ్యక్తి మెదక్ పట్టణంలోని నంబర్ వన్ కళ్లు దుకాణం వద్ద ఒక మహిళతో పరిచయం ఏర్పరుచుకున్నాడు. ఆమెతో మాటలు కలిపి చేగుంట రోడ్ వైపు ఉన్న ధర్మకంట సమీపంలోని పొలానికి తీసుకెళ్లి, ఆమె పై కామావాంఛ తీర్చుకున్న అనంతరం ఇద్దరి మధ్య డబ్బుల విషయంలో వాగ్వాదం జరిగింది. మాటామాటా పెరగడంతో పకీరానాయక్ కోపానికి గురై, అక్కడ పక్కన ఉన్న సీసా బాటిల్‌ను పగలగొట్టి, దానితో మహిళ గొంతు కోసి హత్య చేశాడు. ఈ ఘటనపై అప్పటి ఎస్ఐ శ్రీ పోచయ్య కేసు నమోదు చేసి, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సీఐ శ్రీ ఏ. వెంకటయ్య సమగ్ర దర్యాప్తు నిర్వహించి, అన్ని సాక్ష్యాలను సేకరించారు. ప్రస్తుత సీఐ మహేష్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వెంకటేష్ బలమైన వాదనలు వినిపించారు.కోర్ట్ లైజానింగ్ ఆఫీసర్ ఎస్ఐ విట్టల్, సీడీఓలు కృష్ణ, రామయ్య విచారణ ప్రక్రియలో సహకరించారు.పూర్తి సాక్ష్యాలను పరిశీలించిన గౌరవనీయ న్యాయమూర్తి శ్రీమతి నీలిమ నిందితుడు పకీరానాయక్‌కు జీవిత ఖైదు రూ.15,000 జరిమానా విధించినా రని జిల్లా ఎస్పీ తెలిపినారు. ఈ కేసులో సమర్థంగా దర్యాప్తు చేసి, న్యాయం సాధించేందుకు కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అభినందించారు.

## ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రారంభం

**నేరడలో వైద్య శాఖ కార్యక్రమం**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో నేరడలో ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు గుర్తించిన ఇండ్లలో మాత్రమే ఈ పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. పరీక్షల ఫలితాలలో వ్యాధి నిర్ధారణ అయినవారికి తక్షణం చికిత్స అందించనున్నట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమం 13, 14 తేదీల్లో నేరడ, 15, 16 తేదీల్లో పాతర్లపాడు, 17, 18 తేదీల్లో లచగూడెం గ్రామాల్లో జరగనుంది. పరీక్షల నిర్వహణలో డాక్టర్ సోయల (పల్లె దవాఖాన), వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నేత్ర సూపర్వైజర్లు వీరేందర్, నాగేశ్వరరావు, ల్యాబ్ టెక్నీషియన్ రామారావు, పద్మ, అలాగే ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వరి పొలాల్లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు పరిశీలన

**చింతకాని మండలంలో వ్యవసాయ శాఖ అప్రమత్తం**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలంలోని గాంధీనగర్, పందిలపల్లి గ్రామాల పరిధిలో వరి పొలాల్లో బ్యాక్టీరియా ఆకుఎండు తెగులు కనిపించడం నేపథ్యంలో మండల వ్యవసాయ అధికారిణి సోములపల్లి మానస పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కొంతమంది రైతుల వరి పొలాల్లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించినట్లు గుర్తించామని తెలిపారు. ఆకులపై పసుపు మచ్చలు ఏర్పడి, అంచుల వెంట అలల మాదిరిగా ఎండిపోవడం ఈ తెగులుకు ప్రధాన లక్షణమని పేర్కొన్నారు. తెగులు గమనించిన వెంటనే నత్రజని ఎరువుల వాడకాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని, పూర్తిగా నివారించే మందులు లేవని రైతులు గమనించాల న్నారు. మొదటిదశలోనే తెగులు కనిపించినట్లయితే ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ (0.2గ్రా) లేదా అగ్రిమైసిన్ (0.4గ్రా) లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులు వాడరాదని, చివరి దఫా ఎరువుగా పొటాష్ ఎకరానికి 15%-%20 కిలోలు వేయాలని, పొలాల్లోని పాత నీరు తీసేసి కొత్త నీరు పెట్టడం ద్వారా తెగులును నియంత్రించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కార్తీక్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999